

# సమాజాన్ని మేల్కొలిపేలా
# కాళీపట్నం రచనలు

## శత జయంత్యుత్సవ సదస్సులో
## సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 9 :** కాళీపట్నం రామారావు సాహిత్యంలో కథలు, పాటలు, కవితలు అన్నీ ఉంటాయని సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు అన్నారు. కథా రచయిత కాళీ పట్నం రామారావు శత జయంత్యుత్సవ సదస్సులో ఆయన స్వాగతో పన్యాసం చేశారు. కథలు చెప్పడం మానవ చరిత్రలో భాగమని, అదే రామారావు పాటించారన్నారు. విద్యార్థి దశనుండే కథలు రాయడం ప్రారంభించారని గుర్తుచేశారు. కథలు, పాటలు, కవితలు ఈ మూడిరటిలో రామారావు ప్రావీణ్యం సాధించారన్నారు. సమకాలీన రచయితలకు ఆయన సుపరిచితులన్నారు. మూఢనమ్మకాలను ఆసరా చేసుకొని పేదలను ఏ విధంగా దోచుకుంటున్నారో తన రచనలలో వెల్లడిరచిన వారిలో గురజాడ తర్వాత రామారావు అని చెప్పవచ్చన్నారు. 1970 నాటికి రామారావు సాహిత్యం యజ్ఞం కథ పండి తులను, ప్రజలను ఓకే రకంగా ప్రభావితం చేసిందన్నారు. యజ్ఞం కథ సినిమాగా కూడా వచ్చిందని గుర్తుచేశారు. సామాన్య ప్రజల కష్టనష్టాలు గుర్తించి సామాజిక సాహిత్యం ద్వారా సమాజానికి మేలు చేయాలని భావించాలన్నారు. జీవితాంతం వారు ప్రజా ప్రయోజనాల కోసం రచనలు చేశారన్నారు. భారతదేశంలో కథల కోసం కాళీపట్నం రామారావు లాగా ఎవరూ కృషి చేయా లేదని కొనియాడారు. యువ రచయితలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. నేటితరం రచయితలు ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రజా సంక్షేమం కోసం కథల రాయడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అన్నారు. ముందుగా ఆయన కాళీపట్నం రామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు.




# రచయితగా బాధ్యత తెలిసిన
# కథకుడు రామారావు
## తెలుగు సలహా మండలి కన్వీనర్ మృణాళిని

SANCHALANA VAARTHA PATRIKA
లీడర్
LEADER

విశాఖపట్నం, న్యూస్ లీడర్, నవంబర్ 9: రచయితగా తెలుగు రచయితలలో బాధ్యత తెలిసిన కథకుడు కాళీపట్నం రామారావు అని తెలుగు సలహా మండలి కన్వీనర్ సీ మృణాళిని తెలిపారు. కాళీపట్నం రామారావు శత జయంతి సదస్సుకు అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ ఎంతోమంది కథలు రాసినవారు ఉన్నారని, కారా మాస్టారు అని పేరు ఆయనకే ఉందన్నారు. పరిశీలన, వ్యక్తిత్వ, సాహిత్యంలోను కారా అధ్యాయనం ఉందని నిజమైన అధ్యాయన పరుడన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఆయన ఎవరు రాయని విధంగా రాసి ప్రభావితం చేశారని కొనియాడారు. ఇటువంటి రచయితలు తెలుగులో చాలా తక్కువ మంది ఉన్నారన్నారు. సమాజంలోని ప్రవృత్తులను ఆయన పాత్రలుగా మలిచారన్నారు. తాజ్ మహల్ అందంగా ఉంటుందా, ఆనకట్ట అందంగా ఉంటుందా అని అడిగితే, తనకు ఆనకట్ట ప్రయోజన సౌందర్యం అని కారా అన్నారని తెలిపారు. కొడవటిగంటికి ఆనకట్ట, రావి శాస్త్రికి తాజ్ మహల్, ఆనకట్ట రెండు కనిపిస్తాయని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులకు ఆధునిక మాస్టర్ కారా అన్నారు. కథా రచయితలు సామాజిక పరిణామాల పట్ల బాధ్యత ఉండాలని ఆయన రచనల ద్వారా పిలుపునిచ్చారని తెలిపారు.



# ‘కారా’ కథలు సజీవం

## రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి

విశాఖపట్నం: ఎన్ని వందలు ఏళ్ళు గడిచిన కాళీపట్నం రామారావు కథలు సజీవంగా ఉంటాయని రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి అన్నారు. కాళీపట్నం శతజయంతి సదస్సులో గౌరవ అతిథిగా ఆయన మాట్లాడుతూ యజ్ఞం కథ ఒక ఎత్తు అయితే, కథలు రాయించడంలో కాళీపట్నం రామారావు మరో ఎత్తు అన్నారు. కథలు కోసం జీవితాన్ని కారా అంకితం చేశారన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ కారా కథలను మరింత ప్రాచుర్యంలోకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఇటువంటి గొప్ప సాహిత్య సభ జరగడానికి సహకరించిన కేంద్ర సాహిత్య కార్యదర్శి కే శ్రీనివాసరావుకి రమణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. కథా రచయితగా కారా దేశంలో రచయితలకు ఆదర్శం అని, రైటర్స్ అకాడమీ ఏర్పాటుకి ప్రేరణ రామారావు అన్నారు.

యువకులు కథలు వాళ్లు రాయడానికి ముందుకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి తరంలో రచనలు నాటకాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే రైటర్స్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయికి నాటకాలను తీసుకెళ్లడమే అకాడమీ ధ్యేయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకి రైటర్స్ అకాడమీ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు.



# చైతన్య దీపికలు

# కారా మాస్టారు కథలు

## విమర్శకులు ప్రసాద వర్మ

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 9:** మాస్టారు కథలు తక్కువగా రాసిన సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తున్నాయి చేయనున్నాయని విమర్శకులు సి. ప్రసాద వర్మ అన్నారు. కాళీపట్నం కథల్లో రాజకీయ సాంఘిక అంశాలపై ఆయన మాట్లాడుతూ  వాస్తవికం, యాదృచ్ఛికం మధ్య తేడాను కారా చెప్పారని తెలిపారు. మానవ సంబంధాలలోని అనేక ఘర్షణలను కారా కథలను చదివినప్పుడు తెలుసుకో వచ్చున్నారు. అనేక సామాజిక విషయాలను వాస్తవికంగా కారా కథలలో కనిపిస్తాయన్నారు. దొంగ తనం కన్నా, దోపిడీ ద్వారా ఎక్కువ సంపాదించవచ్చని కథలోని ఒక వాక్యం ద్వారా కారా పేర్కొనడం ఆలోచింప చేస్తుందని తెలిపారు. గ్రామ జీవితాల్లోని అసమానతలు, ఆదిపత్యం  కారా కథా సాహిత్యం అన్నారు. రైతు కూలీలలోని మాలల అణిచివేతను కారా కథల ద్వారా బయట పెట్టారన్నారు. మానవ సమాజంలోని అన్ని రకాల సంబంధ బాంధవ్యాలను కథలలో కారా ప్రస్తావించారన్నారు.



# కుటుంబ వ్యవస్థలోని ఆధిపత్యాన్ని 'కారా' విశ్లేషించారు

## కేఎన్ మల్లేశ్వరి

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 9:** కుటుంబ వ్యవస్థలోని ఆదిపత్యాన్ని కారా కథలలో పాత్రల ద్వారా విశ్లేషించారని రచయిత్రి కేఎన్ మల్లేశ్వరి అన్నారు. సమావేశంలో కాళీపట్నం కథల్లో కుటుంబ సంబంధాల అంశంపై ఆమె మాట్లాడుతూ 1949–92 వరకు కారా కథ రచనల ప్రయాణాన్ని విశ్లేషణ చేశారు. ఈ కథలలో కుటుంబ వ్యవస్థ, దళిత బ్రాహ్మణ కుటుంబాల తేడాలను చిత్రీకరించారన్నారు. తల్లి బిడ్డల మధ్య మానవ సంబంధాలు, కుటుంబంలోని హింస తదితర వాటిపై కథలలో సంభాషణల ద్వారా కారా తెలిపారన్నారు. అలాగే కుటుంబాలలో మహిళల ప్రాముఖ్యత పరిమితం అని మరో కథ ద్వారా కారా చెప్పారన్నారు. సమాజంలో బలహీనులను బలమైన వారు ఎలా పెత్తనం చేస్తారో, కుటుంబంలోని పెద్ద మనిషి వ్యవహారం ఉంటుందని ఇంకో కథలో తెలిపారన్నారు. సదస్సులో కొడవటికంటి, రావి శాస్త్రి, కారా సాహిత్యంపై మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు.



# కాళీపట్నం కథా శిల్పంపై

# జి.వెంకటకృష్ణ

SANCHALANA VAARTHA PATRIKA
లీడర్
LEADER

**విశాఖపట్నం, న్యూస్‌లీడర్, నవంబర్ 9:** విశాఖపట్నం: రచయిత కారా మాస్టారు కథలలో వాస్తవికత ఉంటుందని రచయిత జి.వెంకటకృష్ణ తెలిపారు. సదస్సులో కాళీపట్నం కథా శిల్పం గురించి జి వెంకటకృష్ణ చెబుతూ కారా కథలు చెప్పడంలో ఒక టెక్నిక్ వాడుతుంటారన్నారు. కథ సుదీర్ఘంగా ఉన్న అందులో ఒక వాస్తవిక కథ వస్తువు ఉంటుందని, అందుకే పాఠకులు ఆసక్తిగా చదువుతారని చెప్పారు. కారా కథలో అంశం, లక్ష్యం, ప్రయోజనం ఉంటాయన్నది చదువుతున్నప్పుడు తెలుస్తుందన్నారు. యజ్ఞం జరుగుతున్నప్పుడు ఒకరు ఏ విధంగా బలి పశువుగా మారిపోతారో, కారా కథను అన్వయించవచ్చన్నారు. ఉదాహరణకు అమెరికా బ్రిటన్, ఏ విధంగా క్యూబాను బలి పశువుగా చేసి ఆంక్షలు విధించి వేధిస్తున్నాయో అన్వయించి ఆయన వివరించారు. భౌతికపరమైన విషయాలపై చర్చిస్తూ సామాజిక సమస్యలను కారా కథలలో రాశారని తెలిపారు. కథలలో పాత్ర స్వభావాన్ని వాఖ్యానం ద్వారా కారా తెలియపరిచారన్నారు. సమాజంలోని సహజ భయాన్ని ఎదిరించి బ్రతికే వారు ఉంటారని, అలాగే ఇతరులని భయపెట్టి బ్రతికేవారు ఉంటారని కథలలో తెలిపారన్నారు.



# కారా కథలలో జీవిత అనుభవం ఉంటుంది

## కాళీపట్నం రామారావు వ్యాసాలపై జిఎస్ చలం

**విశాఖపట్నం, న్యూస్ లీడర్, నవంబర్ 10:** కారా కథలలో జీవిత అనుభవం కనిపిస్తుందని కాళీపట్నం రామారావు వ్యాసాలపై జి ఎస్ చలం తెలిపారు. రైటర్స్ అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కథా రచయిత కారా శత జయంతోత్సవ సదస్సు ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ముందుగా కాళీపట్నం రామారావు మోనోగ్రాఫ్ ని ఆవిష్కరించి ఆయన కుమారుడు కాళీపట్నం సుబ్బారావుకి అందజేశారు. డాబా గార్డెన్స్, అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం మధ్యాహ్నం జరిగిన సదస్సుకు రైటర్స్ అకాడమీ సభ్యులు మేడా మస్తాన్ రెడ్డి అధ్యక్షత వహించారు. సదస్సులో చలం మాట్లాడుతూ నేడు పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు సాహిత్యం అంటే ఏమిటో తెలియకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి అప్పుడు వారికి కారా కథలో ఎలా చేరుతాయన్నారు. ఎవరి అనుభవం వారికి ఉంటుందని, కథకుడు కథ వస్తువుపై ఆధారపడి ఉంటారన్నారు. ముఖ్యంగా ఏమి రాస్తున్నామన్నది కథకుడుకి స్పష్టత ఉండాలని సూచించారు. కథలను ఎలా చదవాలో కూడా చెప్పే పుస్తకం వచ్చిందని తెలిపారు. జీవితంలో అనుభవాలను కథలుగా మలచడంలో కారా విజయవంతం అయ్యారన్నారు. కారా 'యజ్ఞం'లో సాంప్రదాయాలు, ఆర్థికపరమైన అంశాలు ఉంటాయన్నారు. కారా పుట్టినరోజున సదస్సు జరగడం గర్వించదగ్గ విషయమని, ఏర్పాటుచేసిన రైటర్స్ అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీలకు కృతజ్ఞతలు తెలిపారు.



### కారా కథల మాస్టారు- ముగింపు సదస్సులో సాహిత్య అభిమాని డాక్టర్ వేమూరి కృష్ణమూర్తి

కారా కథల మాస్టారు అని ముగింపు సదస్సులో సాహిత్య అభిమాని డాక్టర్ వేమూరి కృష్ణమూర్తి అన్నారు. గుంటూరులో విరసం మూడవ మహాసభలు జరిగినప్పుడు తొలిసారిగా కారా మాస్టర్ ని చూశానని తెలిపారు. రావిశాస్త్రి సారా కథలు ఎంత ప్రత్యేకమో, కారా మాస్టారు కథల్లో 'యజ్ఞం ' కథ అంతే ప్రత్యేకం అన్నారు. కార్ల్ మార్క్స్ దాస్ క్యాపిటల్ చదివినప్పుడు అదనపు విలువ గురించి అర్థం కాలేదని, కాని కారా కథల్లో అది కనిపిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు, సమాజం నుంచి నేర్చుకున్నది కారా మాస్టారు కథల రూపంలో రుణం తీర్చుకున్నారన్నారు. అయితే తెలుగు రచయితల నుండే కారా విమర్శలు ఎదుర్కొన్నారని, ఒకరకంగా వారికి అసూయ కారణమని భావిస్తున్నానన్నారు. అధ్యక్షత వహించిన సాహిత్య అకాడమీ సభ్యులు చింతకింది శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు తెలిసిందే కారా మాస్టర్ చేస్తారని, అది కథల్లో కనిపిస్తుందన్నారు. ఇంకా ఈ సదస్సులో సాహిత్య అభిమానులు, రచయితలు, కారా శిష్యులు, తదితరులు పాల్గొన్నారు.



### కారా కథా నిలయం కథలకు గ్రంథాలయం - దాసరి రామచంద్రరావు

కారా కథా నిలయం ఎన్నో కథలకు గ్రంథాలయమని' కథా నిలయం- కాళీపట్నం రామారావు' అంశంపై దాసరి రామచంద్రరావు మాట్లాడుతూ తెలిపారు. కారా కథలలో ఆఖరిగా రాసిన కథ 'నాగరాజు ' తనకు నచ్చిందని తెలిపారు. కథా నిలయంతో తనకు 27 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కారా మాస్టర్ వద్ద రెండు పర్సులు ఉండేవని, ఒకటి వ్యక్తిగతం కాగా, రెండోది కథా నిలయం కోసమని చెప్పారు. పుస్తకాల సేకరణ కోసం కారా ఎంత దూరమైనా ప్రయాణించే వారన్నారు. కారా భార్య మరణించినప్పుడు, తన మరణానికి ముందు పుస్తకం గురించి తపన పడ్డారని గుర్తు చేసుకున్నారు. కారా కథలలో ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృష్టితో రాశారన్నారు.



### కారా మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు - కారా శిష్యుడు హరినాథ్

కథా రచయిత కారా మరణం తెలుగు పాఠకులకు తీరని లోటని కారా శిష్యుడు డీ హరినాథ్ అన్నారు. 2021లో 97 ఏళ్ల వయసులో కారా మరణించారని, మరో మూడేళ్లు జీవించి ఉండుంటే వందేళ్ల జన్మదిన వేడుకలు చేసేవారమని తెలిపారు. నిజంగా దేవుడు ఉండి ఉంటే కారా మాస్టర్ కు నమస్కారం పెట్టే వారని రావిశాస్త్రి అనే వారని గుర్తు చేశారు. కథా నిలయం కారా మాస్టారు ఏర్పాటు చేసినప్పుడు 15 మంది సభ్యులు ఉండేవారని, నేడు ఎనిమిది మంది ఉన్నారన్నారు. కథా నిలయాన్ని అభివృద్ధి చేయడమే కారాకి అందించే నిజమైన నివాళి అన్నారు.